


# ఉపాధ్యాయుల సేవలు సమాజానికి మార్గదర్శకం




- ●పాస్ట్ మల్టిపుల్ చైర్ పర్సన్ లయన్ ఎస్. నరేందర్ రెడ్డి
- ●లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్ ఆధ్వర్యంలో 25 మంది ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం

**ఆమనగల్లు, సెప్టెంబర్ 10(నేటి దర్శిని):** లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్ ఆధ్వర్యంలో"గురు వందనం"కార్యక్రమాన్ని గురువారం కడ్తాల్ లోని జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత బాలుర పాఠశాల లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కల్వకుర్తి నియోజకవర్గ స్థాయిలో 25 మంది ఉత్తమ ఉపాధ్యాయులను ఎంపిక చేసి, ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలు..2026 అందించి, విద్యారంగంలో విశిష్ట సేవలు అందిస్తున్న ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా లయన్ ఎస్. నరేందర్ రెడ్డి హాజరయ్యారు.ఫాస్ట్ మల్టిపుల్ చైర్ పర్సన్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు కేవలం పాఠ్యాంశాలను బోధించేవారు మాత్రమే కాదని, విద్యార్థుల్లో జ్ఞానం, క్రమశిక్షణ, విలువలు ,ఆత్మవిశ్వాసం ,పెంపొందిస్తూ వారి భవిష్యత్తుకు దిశా నిర్దేశం చేసే మహోన్నత వ్యక్తులని ఆయన కొనియాడారు. ఒక మంచి ఉపాధ్యాయుడు తరతరాల భవిష్యత్తును నిర్మించగలరని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుత సమాజంలో విద్యార్థులు డ్రగ్స్,మాదకద్రవ్యాలు ,చెడు వ్యసనాలు మరియు క్రమశిక్షణ రాహిత్యానికి దూరంగా ఉండేలా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని లయన్ నరేందర్ రెడ్డి సూచించారు. విద్యార్థుల భవిష్యత్తును నాశనం చేసే మాదకద్రవ్యాల పట్ల అవగాహన కల్పించడంతో పాటు, క్రమశిక్షణ,మంచి నడవడిక సమాజం పట్ల బాధ్యత వంటి విలువలను చిన్ననాటి నుంచే అలవర్చాలని, ముఖ్యంగా ఒక ఉపాధ్యాయుడు తన జీవితంలో తీర్చిదిద్దిన విద్యార్థుల విజయాల ద్వారా ఆయన పేరు ఎప్పటికీ చిరస్థాయిగా నిలిచిపోతుందని అన్నారు. గౌరవ అతిథులు లయన్ పి. లక్ష్మారెడ్డి రిటైర్డ్ డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్, అలాగే రీజనల్ చైర్మన్ లయన్ ప్రశాంత్ రెడ్డి ఉపాధ్యాయులను అభినందించి విద్యారంగంలో వారి సేవలను కొనియాడారు. కార్యక్రమంలో ఆమనగల్లు మండల విద్యాధికారి పాండు, కడ్తాల్ మండల విద్యాధికారి నిర్మల పాల్గొని ఎంపికైన ఉపాధ్యాయులను అభినందించారు. ఈ కార్యక్రమ చైర్మన్ సి. జంగయ్య కో చైర్మన్ కె.గోవర్ధన్ రెడ్డి, కార్యదర్శి గంగుల శ్రీనివాస్ రెడ్డి, కోశాధికారి గంప శ్రీనివాస్ ఆధ్వర్యంలో కార్యక్రమం విజయవంతం గా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయులను శాలువాలు,ప్రశంసా పత్రాలతో ఘనంగా సత్కరించి, వారి సేవలను గుర్తించి అభినందించారు. "గురువులను గౌరవించడం అంటే భవిష్యత్తును గౌరవించడం"అనే గొప్ప సందేశంతో నిర్వహించిన ఈ కార్యక్రమం ఉపాధ్యాయులు, లయన్స్ సభ్యులు మరియు సభికుల ప్రశంసలను అందుకుందని క్లబ్ పిఆర్ఓ ఎంఏ.పాష తెలిపారు. ఈ కార్యక్రమంలో రీజనల్ చైర్మన్ ప్రశాంత్ రెడ్డి, జూలూరు లింగయ్య, బండెల రామచంద్రారెడ్డి, జూలూరు రమేష్, గుజ్జరి నరసింహ, కొండల్ రెడ్డి, పాపిశెట్టి రాము, వేణు పంతులు, జల్కం రమేష్, జహంగీర్, పిప్పల వెంకటేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడా సమరానికి చింతపల్లి సిద్ధం


- ●సెప్టెంబర్ 15 నుంచి 70వ మండల స్థాయి ఎస్‌జీఎఫ్ పాఠశాలల క్రీడా పోటీలు
- ●ఘడియ గౌరారం జెడ్పీ ఉన్నత పాఠశాల క్రీడా ప్రాంగణంలో పోటీలు
- ●ఉదయం 9 గంటలలోపు క్రీడాకారులు చేరాలి: ఎంఈఓ ఎన్. అంజయ్య

**చింతపల్లి, సెప్టెంబర్ 10 (నేటి దర్శిని):** చింతపల్లి మండల పరిధిలోని ప్రభుత్వ, స్థానిక సంస్థలు, ఇతర అన్ని యాజమాన్యాల పాఠశాలల విద్యార్థులకు క్రీడా ప్రతిభను చాటుకునే వేదిక సిద్ధమైంది. 70వ చింతపల్లి మండల స్థాయి పాఠశాలల క్రీడా సమాఖ్య (ఎస్‌జీఎఫ్) క్రీడా పోటీలు సెప్టెంబర్ 15న నిర్వహించనున్నట్లు మండల విద్యాశాఖాధికారి ఎన్. అంజయ్య తెలిపారు. ఈ మండల స్థాయి క్రీడా పోటీలను ఘడియ గౌరారం జెడ్పీ ఉన్నత పాఠశాల క్రీడా ప్రాంగణంలో నిర్వహించనున్నట్లు వెల్లడించారు. పోటీలు ఒకరోజులోనే పూర్తి చేయనున్నందున అర్హులైన క్రీడాకారులను పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, వ్యాయామ ఉపాధ్యాయులు ముందుగానే ఎంపిక చేసి నిర్ణీత సమయానికి క్రీడా ప్రాంగణానికి తీసుకురావాలని సూచించారు. క్రీడల నిర్వహణ వివరాలు

తేదీ: సెప్టెంబర్ 15

**వేదిక: జెడ్పీ ఉన్నత పాఠశాల, ఘడియ గౌరారం క్రీడా ప్రాంగణం**

క్రీడాకారులు చేరాల్సిన సమయం: ఉదయం 9 గంటలలోపు వయస్సు విభాగాలు అండర్--14 బాలురు, బాలికలు: 01-01-2013 లేదా ఆ తర్వాత జన్మించిన, 6వ తరగతి నుంచి 12వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులు అర్హులు.




అండర్--17 బాలురు, బాలికలు: 01-01-2010 లేదా ఆ తర్వాత జన్మించిన, 6వ తరగతి నుంచి 12వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులు అర్హులు. కబడ్డీకి ప్రత్యేక బరువు నిబంధనలు అండర్--14 బాలికలు: 48 కిలోల వరకు అండర్--14 బాలురు: 51 కిలోల వరకు

అండర్--17 బాలురు, బాలికలు: 55 కిలోల వరకు కబడ్డీలో పాల్గొనే క్రీడాకారులు తప్పనిసరిగా నిర్దేశించిన బరువు పరిమితులకు అనుగుణంగా ఉండాలని ఎంఈఓ తెలిపారు. ప్రతిభ ఆధారంగా మండల జట్టు ఎంపిక మండల స్థాయి క్రీడా పోటీలు, సంబంధిత విభాగాల పోటీలు ఒకరోజులోనే పూర్తి చేయనున్నారు. ఆయా క్రీడల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారుల నుంచి చింతపల్లి మండల స్థాయి జట్టును ఎంపిక చేయనున్నారు. క్రీడాకారుల ప్రతిభ, క్రీడా నైపుణ్యం, వయస్సు, బరువు తదితర ఎస్‌జీఎఫ్ నిబంధనలను పరిగణనలోకి తీసుకుని తదుపరి స్థాయి పోటీలకు మండల జట్టును ఎంపిక చేస్తామని తెలిపారు. ఇంటర్ విద్యార్థులకు ప్రత్యేక సూచన ఇంటర్మీడియట్ చదువుతున్న విద్యార్థులు, విద్యార్థినీలు నిర్దేశిత వయస్సు, బరువు, ఇతర అర్హతలు కలిగి ఉన్నప్పటికీ మండల స్థాయి ప్రధాన పోటీల్లో పాల్గొనే అవకాశం ఉండదు. అయితే మండల స్థాయి పోటీలు ముగిసిన అనంతరం సాయంత్రం నిర్వహించే ప్రతిభా ఎంపికలో వారి క్రీడా నైపుణ్యాలను పరిశీలించి, అర్హత--ప్రతిభ ఆధారంగా చింతపల్లి మండల స్థాయి జట్టుకు ఎంపిక చేసే అవకాశం ఉంటుందని ఎంఈఓ వివరించారు. అర్హులైన క్రీడాకారులను సిద్ధం చేయాలి

మండలంలోని అన్ని యాజమాన్యాల ప్రధానోపాధ్యాయులు, వ్యాయామ ఉపాధ్యాయులు తమ పాఠశాలల నుంచి అర్హులైన క్రీడాకారులను ముందుగానే ఎంపిక చేయాలని సూచించారు. వయస్సు ధ్రువీకరణ పత్రాలు, అర్హత వివరాలు, సంబంధిత పత్రాలతో ఉదయం 9 గంటలలోపు ఘడియ గౌరారం క్రీడా ప్రాంగణానికి చేరుకోవాలని తెలిపారు.

క్రీడాకారులకు క్రీడా నియమ నిబంధనలపై ముందుగానే అవగాహన కల్పించి, సమయపాలన పాటిస్తూ పోటీలను విజయవంతంగా నిర్వహించేందుకు పాఠశాలల సిబ్బంది పూర్తి సహకారం అందించాలని కోరారు. 70వ చింతపల్లి మండల స్థాయి ఎస్‌జీఎఫ్ క్రీడా పోటీలను విజయవంతం చేసేందుకు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, వ్యాయామ ఉపాధ్యాయులు, సంబంధిత సిబ్బంది, క్రీడాకారులు సమిష్టిగా సహకరించాలని ఎంఈఓ ఎన్. అంజయ్య విజ్ఞప్తి చేశారు.

# మట్టి గణపతులను పూజించి పర్య వరణాన్ని పరిరక్షించాలి

●మున్సిపల్ చైర్మన్ పత్య నాయక్



**ఆమనగల్లు,సెప్టెంబర్10 (నేటి దర్శిని):** మట్టి గణపతులను పూజించి పర్యావరణాన్ని పరిరక్షించాలని ఆమనగల్లు మున్సిపాలిటీ చైర్మెన్ పత్య నాయక్ అన్నారు. గురువారం ఆమనగల్లు మున్సిపాలిటీ కార్యాలయం లో ఉచిత మట్టి గణపతులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పత్య నాయక్ మాట్లాడుతూ.. నూటికి నూరు శాతం పాస్టర్ ఆఫ్ పారిస్ రసాయనాలతో గణపతులను ప్రతిష్టిస్తున్నారని, దీని వల్ల పర్యవరణానికి ముప్పు వాటిల్లుతుందని పేర్కొన్నారు. గణేశ్ నవరాత్రులను పర్యావరణహితంగా నిర్వహించేందుకు మట్టి వినాయకులను ప్రతిష్టించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రాఘవేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ తల్లోజు గీతా చారి, కౌన్సిలర్లు వెంకటయ్య, ధోని, సురేష్, వెంకటేష్, రవి నాయక్, మున్సిపల్ సిబ్బంది, అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్.ఎస్.యు.ఐ రాష్ట్ర జాయింట్ సెక్రటరీగా నియామకమైన రామావత్ సేవ నాయక్

●దేవరకొండ నియోజకవర్గ వాసికి ఎన్.ఎస్.యు.ఐ లో రాష్ట్ర పదవి.



**కొండమల్లేపల్లి, సెప్టెంబర్ 10 (నేటి దర్శిని):** నల్గొండ జిల్లా దేవరకొండ నియోజకవర్గం కొండ మల్లేపల్లి మండలం గుర్రపు తండ గ్రామపంచాయతీ కి చెందిన రామావత్ సేవ నాయక్ ను బుధవారం రాత్రి నేషనల్ స్టూడెంట్స్ యూనియన్ ఆఫ్ ఇండియా (ఎన్.ఎస్.యు.ఐ)రాష్ట్ర జాయింట్ సెక్రటరీ గా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు యడవెల్లి వెంకటస్వామి నియమించారు. తన నియామకానికి సహకరించిన దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్ కి, రాష్ట్ర అధ్యక్షులు యడవెల్లి వెంకటస్వామికి, జాతీయ ఎన్.ఎస్.యు.ఐనాయకులు ఎండి అక్బర్ కి, యువనేత నేనావత్ దేవరన్ నాయక్ కి వారు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఎన్.ఎస్.యు.ఐ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ రామావత్ సేవ నాయక్ మాట్లాడుతూ విద్యార్థుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, విద్య రంగా సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేస్తానని వారు అన్నారు. దేవరకొండ నియోజక వర్గం లో ఎన్.ఎస్.యు.ఐ బలోపేతనాకి కృషి చేస్తానని వారు అన్నారు.

RNI NO: TGTEL/25/A0471
తెలుగు దిన పత్రిక
www.epaper.netidarshini.com
శుక్రవారం 11-09-2026

# నమ్మకమైన కాంగ్రెస్ నాయకుడిని కోల్పోయాం

●రమేష్‌రెడ్డి మృతి పార్టీకి తీరని లోటు: ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి





**రాజాపూర్ సెప్టెంబర్10 (నేటి దర్శిని మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో ):** రాజాపూర్ మండలంలోని చెన్నవెల్లి గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు రమేష్‌రెడ్డి మృతి పట్ల జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్‌రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. గురువారం స్వగ్రామంలో రమేష్‌రెడ్డి పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి, దుష్యంత్‌రెడ్డి పాడె మోసి అంతిమ యాత్రలో పాల్గొనడం ప్రత్యేకంగా నిలిచింది. రమేష్‌రెడ్డి పార్టీకి ఎంతో నమ్మకమైన నాయకుడని, ఆయన మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కుటుంబ సభ్యులకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

# వ్యక్తిత్వ వికాసంతోనే యువతలో ఆత్మవిశ్వాసం: డా. కె. రాజ్ కుమార్ రెడ్డి








**మహబూబ్‌నగర్, సెప్టెంబర్10 (నేటి దర్శిని):** గిరిజన విద్యార్థుల సంఘం ఆధ్వర్యంలో మహబూబ్‌నగర్‌లో నిర్వహించిన రెండు రోజుల వ్యక్తిత్వ వికాస అవగాహన సదస్సుకు భీష్మ రాజ్ ఫౌండేషన్ చైర్మన్ డా. కె. రాజ్ కుమార్ రెడ్డి హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి నిర్వాహకులు రవీందర్ నాయక్ ప్రత్యేకంగా డా. కె. రాజ్ కుమార్ రెడ్డిని ఆహ్వానించగా, సదస్సుకు విచ్చేసిన ఆయనకు నిర్వాహకులు ఘన స్వాగతం పలికారు.

ఈ సందర్భంగా యువతలో ఆత్మవిశ్వాసం, వ్యక్తిత్వ వికాసం, మానసిక ధైర్యం పెంపొందించడంతో పాటు, జీవితంలో నిర్దేశించుకున్న లక్ష్యాలను సాధించేందుకు అవసరమైన నైపుణ్యాలు, ఆలోచనా విధానం తదితర అంశాలపై అవగాహన కల్పించారు. యువత తమలోని ప్రతిభను గుర్తించి, ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని సదస్సులో సూచించారు. విద్యార్థులు, యువత భవిష్యత్తుకు దోహదపడే ఇలాంటి అవగాహన కార్యక్రమాలను మరిన్ని నిర్వహించాలని డా. కె. రాజ్ కుమార్ రెడ్డి ఆకాంక్షించారు.

# చాకలి ఐలమ్మ 41 వ వర్ధతి



**చైతన్య పురి సెప్టెంబర్ 10 (నేటి దర్శిని) :** చాకలి ఐలమ్మ 41 వ వర్ధతి సందర్భంగా ఆర్ కె పురం డివిజన్ లొ బైక్ ర్యాలీ నిర్వహించి కొత్తపేట్ లొని చాకలి అయిలమ్మ విగ్రహనికి పూల మాల వేసి నివాళులు అర్పించిన ఆర్ కె పురం రజకుల సంఘం నాయకులు. అనంతరం 500 మందికి అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రజకుల సంఘం నాయకులు మాట్లాడుతూ.. తెలంగాణ సాయుధ పోరాటంలో చాకలి ఐలమ్మ దొరలకు, వ్యతిరేకంగా నిజాంకు వ్యతిరేకంగా విరోచితంగా పోరాటం చేసిందని అన్నారు. ఆమె పోరాటం అందరికీ స్ఫూర్తిదాయకమని అన్నారు. కార్యక్రమంలో రజక సంఘం నాయకులు, బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు

# డోర్లు మూసి కౌన్సిల్ సమావేశమా..?

●ఇస్నాపూర్ బల్దియా కమిషనర్ తిరు పై తీవ్ర విమర్శలు.
●అసలు కౌన్సిల్ సమావేశంలో ఏం జరిగింది...?







**పటాన్ చెరు, సెప్టెంబర్10 (నేటి దర్శిని):** ఇస్నాపూర్ బల్దియా లో అసలు ఏం జరుగుతుంది.? బల్దియా అధికారులపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఎక్కడ చూసినా అక్రమ నిర్మాణాలు కబ్జాలు అక్రమార్కులు ఇష్టానుసారం వ్యవహరిస్తున్నారు ఇవి నిరోధించాల్సిన కమిషనర్ ఎప్పుడు ఒక రకమైన వ్యవహార శైలి ప్రదర్శిస్తుండడం ఇస్నాపూర్ మున్సిపల్ పరిధిలో తీవ్ర విమర్శలకు తావిస్తోంది ఇదే సందర్భంలో గురువారం ఇస్నాపూర్ మున్సిపల్ కౌన్సిల్ సమావేశం లకుడారం వార్డు కార్యాలయంలో నిర్వహించారు అయితే ఆ సమావేశం సందర్భాన్ని మీడియాకు ఆహ్వానం పలికారు తీరా మీడియా అక్కడికి రాగానే మున్సిపల్ కమిషనర్ మీడియా సమావేశ మందిరం డోర్లు కిటికీలు మూసివేసి మీడియాను నిరోధించే ప్రయత్నం చేశారు ఇదే సందర్భంలో మీడియా ప్రతినిధులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు మీరు మీరు సమావేశం నిర్వహించుకునే వ్యవస్థ ఉంటే మాకెందుకు సమాచారం ఇచ్చారు అలాంటప్పుడు మీరు మీరు మాట్లాడుకోవచ్చు కదా మమ్మల్ని పిలిచి అవమానిస్తారా అంటూ నిలదీశారు ఈ సందర్భంగా ఇస్నాపూర్ మున్సిపల్ కమిషనర్ మేకపోతు గంభీర్యం ప్రదర్శిస్తూ వెళ్లిపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది ఇంతకు ఇస్నాపూర్ మున్సిపల్ కౌన్సిల్ సమావేశం ఎందుకు జరిగినట్లు అందులో వారు ఏ తీర్మానాలు ఏ సమస్యలపై చర్చలు జరిపారు ప్రజలకు తెలవాల్సిన అవసరం లేదా మీడియా ద్వారానే వ్యవస్థకు సమాచారం ఉంటుంది మీడియాను కమిషనర్ ఎందుకురా అని అన్నట్లు ఆరోపణలు విమర్శలు ఇస్నాపూర్ బల్దియా ప్రజలకు తెలవదా అంటూ కమిషనర్ ను ప్రశ్నిస్తున్నారు.

# తీదేడు పంచాయతీ పరిధిలో రాజకీయ ప్లెక్సీలకు స్థానం లేదు..!

●ప్రభుత్వ కార్యాలయాల గౌరవం.. గ్రామంలో శాంతియుత వాతావరణమే లక్ష్యం
●బీజేపీ నాయకుల ఫిర్యాదుపై సర్పంచ్ స్వప్న శేఖర్ రెడ్డి రీ-పిటిషన్
●అందరికీ ఒకే నిబంధన.. రాజకీయ కక్షతో ప్లెక్సీ తొలగించలేదు



**చింతపల్లి, సెప్టెంబర్ 10 (నేటి దర్శిని) :** చింతపల్లి మండలం తీదేడు గ్రామపంచాయతీ కార్యాలయ పరిధిలో రాజకీయ పార్టీలకు సంబంధించిన ప్లెక్సీలకు స్థానం లేదని గ్రామ సర్పంచ్ ఉలుపాల స్వప్న శేఖర్ రెడ్డి స్పష్టం చేశారు. గ్రామంలో శాంతియుత వాతావరణాన్ని, ప్రభుత్వ కార్యాలయాల గౌరవాన్ని కాపాడటమే తమ ఉద్దేశమని తెలిపారు. గ్రామ పంచాయతీ పాలకవర్గం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్లెక్సీపై మరో రాజకీయ పార్టీకి సంబంధించిన ప్లెక్సీ ఏర్పాటు చేయడంతో అనవసరమైన వివాదాలకు, ప్రజల మనోభావాలు దెబ్బతినే పరిస్థితులకు అవకాశం ఏర్పడిందని సర్పంచ్ పేర్కొన్నారు.

ఫిర్యాదుతో ప్లెక్సీ తొలగింపు ఈ విషయమై గ్రామ పంచాయతీకి ఫిర్యాదు అందడంతో గ్రామ పంచాయతీ కార్యాలయ పరిధిలో ఎలాంటి రాజకీయ పార్టీకి సంబంధించిన ప్లెక్సీలు ఏర్పాటు చేయరాదనే ఉద్దేశంతోనే సిబ్బంది ద్వారా సదరు ప్లెక్సీని తొలగించినట్లు ఆమె తెలిపారు. ప్లెక్సీ తొలగింపుపై బీజేపీ నాయకులు ఎంపీడీఓకు, చింతపల్లి ఎస్ఐ ముత్యాల రామమూర్తికి ఫిర్యాదు చేయడంతో సర్పంచ్ స్వప్న శేఖర్ రెడ్డి రీ-పిటిషన్ ద్వారా తన వివరణను సమర్పించారు. అన్ని వర్గాలకు సమానమైన ప్రభుత్వ కార్యాలయం గ్రామపంచాయతీ కార్యాలయం అన్ని రాజకీయ పార్టీలకు, అన్ని వర్గాల ప్రజలకు సమానమైన ప్రభుత్వ కార్యాలయమని సర్పంచ్ తెలిపారు. అక్కడ రాజకీయ పార్టీలకు సంబంధించిన ప్లెక్సీలు ఏర్పాటు చేయడం వల్ల అనవసరమైన వివాదాలు తలెత్తే అవకాశం ఉందన్నారు. తాను ఎలాంటి రాజకీయ కక్షతోనూ ప్లెక్సీని తొలగించలేదని, గ్రామపంచాయతీ కార్యాలయ పరిధిలో రాజకీయ పార్టీలకు సంబంధించిన ప్లెక్సీలు ఉండకూడదనే సాధారణ నిబంధనను అందరికీ సమానంగా వర్తింపజేసే ఉద్దేశంతోనే చర్య తీసుకున్నామని స్పష్టం చేశారు. ఫిర్యాదును పునఃపరిశీలించాలి

ఈ విషయాన్ని సమగ్రంగా పరిశీలించి, వాస్తవ పరిస్థితులను పరిగణనలోకి తీసుకుని బీజేపీ నాయకులు ఇచ్చిన ఫిర్యాదును పునఃపరిశీలించాలని ఎంపీడీఓ కార్యాలయానికి, చింతపల్లి ఎస్ఐకి సర్పంచ్ స్వప్న శేఖర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు బొడ్డు పార్వతమ్మ యాదగిరి, మాదగోని కృష్ణ గౌడ్, గంటెల అలివేలు సోమయ్య, దాసరి కళమ్మ ముత్తయ్య, రెడ్డి పద్మ పరమేష్ ముదిరాజ్, శివర్ల పర్వతాలు యాదవ్, గ్రామస్తులు మద్రు రామారావు, సిమర్ల శ్రీను యాదవ్, దాసరి తిరుపతయ్య, వీరమల్ల వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# కురుమేడ్‌లో అంగరంగ వైభవంగా శ్రీ ముత్యాలమ్మ తల్లి బోనాలు





●పోతురాజుల ఆటలు.. డప్పు మేళాలు.. శివసత్తుల శిగాలతో మార్మోగిన గ్రామం
●భక్తిశ్రద్ధలతో ముత్యాలమ్మ తల్లికి బోనాల సమర్పణ

**చింతపల్లి, సెప్టెంబర్ 10 (నేటి దర్శిని) :** చింతపల్లి మండలం కురుమేడ్ గ్రామంలో శ్రీ ముత్యాలమ్మ తల్లి బోనాల పండుగను అంగరంగ వైభవంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ కంబాలపల్లి చెన్నమ్మ లాలయ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలకు గ్రామ ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై అమ్మవారికి భక్తిశ్రద్ధలతో బోనాలు సమర్పించారు. పోతురాజుల ఆటలు.. డప్పు మేళాలతో సందడి బోనాల వేడుకల్లో భాగంగా పోతురాజుల ఆటలు, డప్పు మేళాలు, శివసత్తుల శిగాలతో కురుమేడ్ గ్రామం ఆధ్యాత్మిక సందడితో కళకళలాడింది. భక్తులు ఉత్సాహంగా పాల్గొని ముత్యాలమ్మ తల్లిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. భక్తి శ్రద్ధలతో బోనాల సమర్పణ గ్రామంలోని మహిళలు సంప్రదాయబద్ధంగా బోనాలు ఎత్తుకుని అమ్మవారి ఆలయానికి చేరుకున్నారు. ప్రత్యేక పూజలు నిర్వహించి శ్రీ ముత్యాలమ్మ తల్లికి బోనాలు సమర్పించారు. అమ్మవారి కృపతో గ్రామ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని భక్తులు ఆకాంక్షించారు. పండుగ వాతావరణంలో కురుమేడ్ బోనాల సందర్భంగా గ్రామంలో ఎటుచూసినా భక్తి వాతావరణం నెలకొంది. యువత, మహిళలు, గ్రామ ఎంపీటీసీ కుంభం శ్రీశైలం శ్వేత గౌడ్ ఉప సర్పంచ్ అనంతుల పవన్ గౌడ్ గ్రామ పెద్దలు, భక్తులు ఉత్సాహంగా పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

